# జమీన్ రైతు

## బులిటిన్

6—7—47 ఆదివారం | నెల్లూరు | వెల 0—0—3

# హిందూ—ముస్లిం గలాటా

## 144 సెక్షన్

ఈ వుత్తర్వు 5 తేది నుండి 15 దినాలు అములులో వుండును. గనిలోని ముఖ్యవిషయాలు:—షాపులు, హోటళ్ళు మున్నగు అన్నివిధాల వ్యాపారసంస్థలు సా॥ 6 గం॥ లకే మూసివేయవలెను. ఏ ఒక్కరూ గూడా రాత్రి 8 గంటలనుండి ఉదయం 6 గంటల వరకు వీధుల్లో తల వెళ్ళబెట్టరాదు. పగలు 5 గురు గాని, అంతకు మించిగాని ఒకటిగా చేరరాదు. శస్త్రాలు, కత్తులు, తుపాకులు మొదలగు అపాయకర ఆయుధాలను ధరించరాదు. ఉత్తర్వులో యీ విధంగా వుండినా భోజన హోటళ్ళు మాత్రమురాత్రి 8 గం॥ల వరకు వుండవచ్చునని మూజిమానిగా చెప్పబడింది.

## 2 మరణాలు

4 తేది సా॥ మూలాపేట ధర్మరాజుల దేవళం వద్ద ఒక ముస్లిం, కత్తిపోటులో చనిపోయినాడు.

6 తేది సా॥ 7 గంటల ప్రాంతంలో టవున్ పోలీసు స్టేషను ఉత్తరంగా, జండావీధికి ఎదట బజారు రోడ్డులోనే కృష్ణతల్లా వాని, పానుగంటి భద్రయ్య అనే విశ్వబ్రాహ్మణు పొడవబడి, ఆసుపత్రిలో 6 తేది ఉదయం 10 గంటల ప్రాంతంలో చని పోయినారు,

యీ సందర్భంలో నజీరియా డ్రైవరు అగ్బరును అరెస్టు చేసిరి.

## బాకు పోట్లు

బ్రదర్ ఎడ్వర్డు అనే రోమన్ కేథలిక్ (కడప జిల్లా రెడ్డిమఠాంతరుడు) 4 తేది సా॥ 4—30 గం॥ల ప్రాంతంలో ట్రంకురోడ్డు, కోమలవిలాసకు ఉత్తరంగా పొడవబడి, ఆసుపత్రిలో చికిత్సింపబడుచున్నారు. పరవాలేదు దాగున్నారు.

5 తేది మధ్యాహ్నం — కొత్తహాలునుంచి బైటకు వస్తుండగా (1) షేక్ మస్తాన్ అనే వ్యక్తిని తల మీద, ఎడమ చేతిమీద పొడిచారు. (2) సుబేదారు పేట సోడాషాపు ఓనరు మహమ్మద్ గౌస్ (బుచ్చి వాస్తవ్యుడు) ను యెడమ చేతిమీద పొడిచారు. (3) బాషాను కర్రతో కొట్టారట. మస్తాన్, గౌస, యిద్దరు మాత్రం ఆసుపత్రిలో వున్నారు. బాషాకేమీ దెబ్బలు లేవు, యింటికి వెళ్ళాడు. ఈ ముగ్గురిని కొత్తహాలు వద్దనే కొట్టారు.

## కుప్ప తగుల బెట్టుట

మూలాపేట నాయుడు రమణారెడ్డి తాలూకా వరి వాటుగొట్టిన కుప్పను 4 తేది రాత్రి తగులబెట్టగా పోలీసు ఆర్పింది.

## 18 మంది అరెస్టు

ఈసందర్భంలో హిందువులు, మహమ్మదీయులు చేరి 18 మందిని మాత్రం అరెస్టు చేశారు. వన్నుల్లాను

నెల్లూరు, [illegible] ప్రెస్సులో [illegible] ముద్రితము

మేజిస్ట్రేటు రిమేండు యిచ్చారు.

## జాగ్రత్త!

గుంపులు గుంపులుగా వున్నవారిని పోలీసులు పట్టుకపోతున్నారు. స్టేషనుకు తీసుకపోగా పై అధికారులు హెచ్చరికచేసి వదలిపెట్టినారు. ఇకమీదట 5 గురు గాని, అంతకు మించిగాని వుంటే 144 సె॥ తిరస్కరించిన నేరంక్రింద అరెస్టుచేసి కేసుపెడతారు. జాగ్రత్త!!

## చెప్పుదెబ్బలు

4 తేది మధ్యాహ్నం సంతపేట బస్‌స్టాండు వద్ద తకరారులో కోవూరు వాసి, నజీరియా నౌకరైన గాది రాజ కాళయ్యను ఎవరో చెప్పుతో కొట్టినారట పాపం।

## శాంతి సభ

ఎ. సి. సుబ్బారెడ్డి, ఏమగ సుందర్రామిరెడ్డి, పైడా సుబ్బరామయ్య, సి. సి. రెడ్డి, కే. యల్. నా. రావు, మహబూబ్‌ఖాన్ సాహెబ్, అన్సారీ, కమ్యూనిస్టు అనంతరామయ్య అడ్వకేటు. కలెక్టరు, సూపరెంటు, డిప్టి సూపరెంటు. డిస్ట్రిక్టుజెడ్జరు. వీరలు 5 తేది 11 గం॥ నుండి 12-30 వరకు సమావేశమై శాంతికృషిని గూర్చి చర్చించుకొనిరి.

ఈ దినం పగలు 3 గంటలనుండి ఏ దుండగాలు జరక్కుండా పూచీ వహవలసినదిగా హిందువుల తరఫున ఎ. సి. సుబ్బారెడ్డి, పైడా సుబ్బరామయ్య గారలున్నూ—ముస్లిముల తరఫున అన్సారీ సాహెబ్, మహబూబ్‌ఖాన్ సాహెబ్‌గారలున్నూ ఒప్పుకొనిరి తక్కిన విషయాలకు ఎల్లుండి సమావేశము

దీన్ని ఉభయ పక్షాలవారును శిరసావహించి, చీమ చిటుక్కుమనకుండాచేసి భయకంపితులైన ప్రజలను కాపాడెదరుగాక యని, ఇరుమతాలవారిని కోరుచున్నాము.

## టవున్‌లో బస్ సర్వీస్

టవున్‌లో భయకారణంగా 6 తేది పగలు 2 గంటలనుండి యీ క్రింది విధంగా రెండు బస్ మార్గాలను తాత్కాలికంగా నడపుటకు ఏర్పాటు జరిగింది—

1 వ మార్గము—N. B. T. సర్వీస్ నవాబుపేట నుండి బైలుదేరి, రైల్వేస్టేషన్, సంతపేట, చిన్నబజారు, పెద్దబజారు, ట్రెస్సు రోడ్డు, మూలాపేట మిడిలిస్కూల్, పోలీసు ఆఫీసు వద్దకుపోయి తిరుగా అదేదారిన వచ్చును—

2 మార్గం—నజీరియా సర్వీస్. అనకట్టవద్ద బైలుదేరి, రంగనాయకులపేట, సంతపేట, రైల్వేస్టేషన్, తిరుగానంతపేట, ట్రంకురోడ్డు, మద్రాసుబస్‌స్టాండు, కస్తూరిదేవి విద్యాలయంమీదుగా పోలీసుఆఫీసు, ఆర్డి బంగళా—తిరిగి అదేమార్గాన వెనకకు అనకట్టవరకు

రాత్రిపూటఅన్ని రైళ్ళకు బస్సులసౌకర్యముండును.

రేట్లు:—రైల్వేస్టేషనువరకు 0—2—0 ఆదిదాటితే 0—4—0లు యేర్పాటు.

బందోబస్తు:—బస్సులలో పోలీసు బందోబస్తు వుండగలదు.

## జామీనుమీద విడుదల

13 మంది హిందువులను, ముగ్గురు ముస్లిములను జామీనుమీదవదలిరి.

## అనవసర వదంతులు

అబద్ధపు వదంతులు విశేషముగా పుట్టుచున్నవి వాటిని ప్రజలునమ్మవద్దు

## సూచన

యు. టి. యస్. షెడ్డు బందావీధి నుండి మార్చడం మాత్రం చాలాఅవసరంగా కనిపిస్తున్నది.

• • •

ఆసుపత్రిలో వున్న, గాయాలు తగిలిన వారందరు బాగున్నారు.

యీ దినం సా॥ 6 గంటలవరకు గలాటాలేమీ లేవు.

## ఈ బులిటిన్

భయకంపితమైన అనవసరవదంతులు ప్రబలుతున్నందున, అట్టివిలేకుండాచేయుటకు తాత్కాలికంగా ప్రతిరోజూ సా॥ 4 గంటలకు యీబులిటిన్ ప్రచురించబడును.

జ. రై, సంపాదకులు.

జమీన్‌రైతు ముద్రణాలయంలో, నెల్లూరు వెంకట్రామానాయుడుచే ప్రకటింపబడినది, నెల్లూరు.